క్లుప్తంగా

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


జాన్‌రెడ్డి, అధ్యక్షుడు

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోమటిరెడ్డి జాన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మాచర్ల శైలేష్, కొడదల లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కే.సంతోష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింగ్ వెంకన్న, కార్యదర్శులుగా నాగిళ్ల కిరణ్, గొలుసు లింగయ్య, మాచర్ల రవి, కోశాధికారిగా ఎస్‌కే ఇమామ్‌లు ఎన్నికయ్యారు.

రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కొండూరు సత్యనారాయణ



నల్లగొండ: చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కొండూరు సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న ఐలమ్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుందని తెలిపారు.

రాష్ట్ర కన్వీనర్‌గా సందీప్



నకిరేకల్ : చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీలో నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పగిళ్ల సందీప్‌కు చోటుదక్కింది. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ రాష్ట్ర కన్వీనర్‌గా సందీప్ నియామకమయ్యారు.

నేడు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నల్లగొండ: పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ సంబరాల్లో మహిళలంతా కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

యూరియా కోసం తిప్పలు

నకిరేకల్ : యూరియా కోసం రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నకిరేకల్‌లోని పీఏసీఎస్‌కు యూరియా వస్తుందని తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాల రైతులు బుధవారం ఉదయాన్నే తరలివచ్చి టోకెన్ల కోసం బారులు తీరారు. ఈ సెంటర్‌కు 444 బస్తాల యూరియా రాగా రైతుకు రెండు బస్తాల చొప్పున అందజేశారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మునుగోడు మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి, పోగుల సుభాష్ మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున పంపిన నగదును బుధవారం ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, నాయకులు మేడి యాదగిరి, నిమ్మల స్వామి, భీమగోని స్వామి, మాదగోని రుషిగౌడ్, ముత్యాలు, దేవలోకం, సత్తయ్య, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చండూరు : ఈఎల్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో పార్టీలకతీతంగా దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని ఆ ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్‌వీ భాస్కర్ పిలుపునిచ్చారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో దసరా ఉత్సవాల పోస్టర్లను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్సవాలకు 10 వేలకుపైగా నియోజకవర్గ ప్రజలు కదిలి రానున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితోపాటు వివిధ పార్టీకు చెందిన ముఖ్యులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గొరిగె సత్తయ్య, బొల్లేపల్లి వెంకటేశంగౌడ్, వెంకటేశం, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

26న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

నాంపల్లి: నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 26న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

భవనం ప్రారంభించేది ఎప్పుడు !

- నెలరోజుల క్రితం పూర్తయిన ఇందిరమ్మ ఇంటి నమూనా బిల్డింగ్ పనులు
- ప్రధాన ద్వారానికి తాళం
- ప్రారంభానికి జాప్యం చేస్తున్న అధికారులు


కేతేపల్లిలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా భవనము

కేతేపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. ఇందులో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలో సైతం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో హౌసింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో నమూనా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. నెల రోజుల క్రితం భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయినా నమూనా భవనాన్ని ప్రారంభించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు.

ప్రధాన ద్వారానికి తాళం వేసి ఉండడంతో..

కేతేపల్లి మండలంలోని మొత్తం 459 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. వీరిలో చాలావరకు ఇంటి నిర్మాణాలు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్మించిన నమూనా భవనం మాదిరిగానే లబ్ధిదారులు సైతం తమ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని అధికారులు సూచించారు. అయితే నమూనా భవనాన్ని ప్రారంభించకపోవడంతోపాటు ప్రధాన ద్వారానికి తాళం వేసి ఉండడంతో లోపల వైపు ఇంటి నిర్మాణం ఏవిధంగా ఉందో చూసేందుకు లబ్ధిదారులకు వీలు లేకుండా పోయింది. భవనాన్ని త్వరగా ప్రారంభించినట్లయితే ప్రజలకు చూసే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నమూనా భవనాన్ని ప్రారంభించాలని మండల వాసులు కోరుతున్నారు.

నమూనా భవనాన్ని ప్రారంభించాలి



నమూనా భవనం నిర్మించి నెలలు గడుస్తున్నా ప్రారంభించడంలో జాప్యం జరుగుతోంది. మరోవైపు లబ్ధిదారులు నమూనా భవనం మాదిరిగా ఇళ్లు నిర్మించుకుంటేనే బిల్లులు మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారు. భవనాన్ని ప్రారంభించకుంటే లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంపై ఎలా అవగాహన ఉంటుంది. అధికారులు స్పందించి వెంటనే భవనాన్ని ప్రారంభించాలి.

– పిట్టల వెంకట్, చెర్కుపల్లి

నాణ్యమైన విత్తనాలు వాడాలి


నకిరేకల్ : నెల్లిబండలో వరి చేను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త వెంకటరామాంజనేయులు

నకిరేకల్ : రైతులు నాణ్యమైన వరి విత్తనాలతో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల శాస్త్రవేత్త ఎ.వెంకటరామాంజనేయులు సూచించారు. నకిరేకల్ మండలం నెల్లిబండ శివారులో రైతు యానాల శేఖర్‌రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో కెఎస్‌ఎం 1638 రకం విత్తనాలతో వరి సాగు చేశారు. ఈ వరి పైరును బుధవారం శాస్త్రవేత్త వెంకటరామాంజనేయులు సందర్శించారు. ఏపుగా ఎదిగిన వరి పైరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ లింగయ్య, రైతులు యానాల వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, లింగారెడ్డి, రాంరెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాగులో మెళకువలు పాటించాలి

మర్రిగూడ : వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు అందించే సలహాలు, సూచనలను రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ ఏవి.రామాంజనేయులు అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంతోపాటు వట్టిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన కేఎస్‌ఎం 1638 రకం వరి పొలాలను సందర్శించి ఆయన మాట్లాడారు. పచ్చిరొట్ట ఎరువులు అయిన జనుము, జీలుగా, కానుగ, వేప, సుబాబుల్ వంటి ఆకులను వెదజల్లి దుక్కిలో దున్నడం వల్ల భూమి సారవంతం అవుతుందన్నారు. పంటలో ఆశించే తెగుళ్ల నివారణకు పలు సూచలను చేశారు. కార్యక్రమంలో ఏఓ ఎం.సాహస్, ఏఈవో పి.విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

అలుగుపోస్తున్న నార్కట్‌పల్లి చెరువు


నార్కట్‌పల్లి చెరువు

నకిరేకల్ : నార్కట్‌పల్లి చెరువు 12 సంవత్సరాల తర్వాత నిండి అలుగు పోస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో ఉదయ సముద్ర ప్రాజెక్టు ద్వారా నార్కట్‌పల్లి చెరువులోకి నీరు చేరింది. ఈ చెరువు నిండడంతో చెరువు కింద ఉన్న గ్రామాలైన ఏపీ లింగోటం, మాధవ ఎడవల్లి గ్రామాల చెరువులు నిండే అవకాశం ఉంది. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి గోపాలపల్లి వరకు కాల్వ పనులు పూర్తయ్యాయి. అక్కడి నుంచి మాధవఎడవెల్లి, ఏపీ లింగోటం, నార్కట్‌పల్లి గ్రామ రైతులు చందాలు వేసుకుని కాల్వ పనులు పూర్తిచేయడంతో నార్కట్‌పల్లి చెరువు నిండింది. మాధవఎడవెల్లి, ఏపీ లింగోటం చెరువులు నిండేవరకు ఉదయసముద్రం ప్రా జెక్టు మోటార్లు కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ రవి

నల్లగొండ: దుర్గామాత ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నల్లగొండ ఇన్‌చార్జ్ డీఎస్పీ రవి అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో దుర్గాదేవి మండప నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు మండపంలో ఉండాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద మైకులు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పెట్టకూడదని సూచించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్‌ఐ సతీష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నాంపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఏదుళ్ల సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెనూ పెంచాలని, నెలనెలా మధ్యాహ్న భోజన కార్మికుల అకౌంట్లో బిల్లులు జమ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన సమస్యలపై ఈ నెల 25న నల్లగొండలో నిర్వహించనున్న సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రమీల, గాదెపాక పార్వతమ్మ, సుజాత, అరుణ, సైదమ్మ, రాములమ్మ, అలివేలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో యూరియా


యూరియా నిల్వలను పరిశీలిస్తున్న చైర్మన్ మల్లేష్‌గౌడ్

చిట్యాల: రైతులకు అవసరమైన యూరియా చిట్యాల పీఏసీఎస్‌లో సరిపడా అందుబాటులో ఉందని చిట్యాల పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్ తెలిపారు. చిట్యాల పీఏసీఎస్‌లో బుధవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 60,237 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. గత సీజన్‌లో కంటె అదనంగా 31,250 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అమ్మినట్లు వివరించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మచారి, వైస్ చైర్మన్ మెండె సైదులు, డైరెక్టర్‌లు నర్రా మోహన్‌రెడ్డి, జగిని భిక్షంరెడ్డి, కన్నెబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు అందరికీ ఇవ్వాలి

నకిరేకల్ : బతుకమ్మ చీరలు 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు అందజేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ ప్రభుత్వాన్ని కోరారు. ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఐద్వా సభ్యులు బుధవారం ఇంటింటా పర్యటించారు. ఈ సందర్భంగా జిట్టా సరోజ మాట్లాడుతూ బతుకమ్మ చీరలను కేవలం సమభావన సంఘాల సభ్యులకే పంపిణీ చేస్తామనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, ప్రతినిధులు పన్నాల శశికళ పాల్గొన్నారు.

బతుకమ్మ కవి సమ్మేళనంలో నల్లగొండ కవులు


మెమెంటోలతో నల్లగొండ కవులు

నల్లగొండ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి బతుకమ్మ ఉత్సవాల్లో నల్లగొండకు చెందిన కవులు తమ కవిత్వాన్ని వినిపించారు. బుధవారం రవీంద్ర భారతి వేదికగా జరిగిన కవి సమ్మేళనానికి నల్లగొండకు చెందిన కవి బెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో కవులు అంబటి వెంకన్న, పెరుమాళ్ల ఆనంద్, సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, గద్దం శ్రీను, వంగిపురం ప్రవీణ, భాను శ్రీ కోత్వాల్ హాజరయ్యారు. వారిని వేదికపై ఘనంగా సన్మానించారు.

కంటి వైద్య శిబిరం

మునుగోడు: వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు మండల వైద్యాధికారి డాక్టర్ మాధురి సూచించారు. బుధవారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 102 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందజేసినట్లు ఆమె తెలిపారు. డాక్టర్ బెతరీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలోని రామచంద్రారెడ్డి నగర్‌లో బుధవారం సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లేపల్లి ఆదిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, తోటి పాండరీ, మదార్, యూసుఫ్, ఆర్ఎస్ రాములు, తన్నీరు శివ, మారమ్మ, రవీందర్ రెడ్డి, ధనలక్ష్మి, తిరుపతయ్య, అంజయ్య గొనియా, పారిజాత, సత్తయ్య, చంటి, అంజి, నరసింహ, శ్రీకాంత్, లింగయ్య, సాలమ్మ, శ్రీను, విన్ను, కిశోర్ పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా చేయాలని వినతి

చిట్యాల: మున్సిపాలిటీలోని పదో వార్డులో ఇంటింటికీ తాగు నీరు సరఫరా చేయాలని కోరుతూ బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం ఆ వార్డు ప్రజలు చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడాది కాలంగా మున్సిపాలిటీ సరఫరా చేసే నీటితోపాటు కృష్ణా జలాలు తమకు అందడం లేదని తెలిపారు. పల్లపు చంద్రకళ, కవిత, నీలమ్మ, సౌమ్య, శైలజ, సుజాత, రామారావు, నర్సింహ, భిక్షం, మరయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పోషకాహార వంటల తయారీ పోటీలు

నల్లగొండ: పోషణ మాసంలో భాగంగా నల్లగొండలోని ఎఫ్‌సీఐ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆరోగ్యకరమైన తక్కువ కొవ్వు, చక్కెర గల ఆహార పదార్థాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ ఏజీఎం డాక్టర్ రాఘవేంద్రసింగ్ మాట్లాడుతూ ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు సంస్థ ఉద్యోగులు, సామాన్య ప్రజానీకానికి పోషకాహారంపై అవగాహన పెంచేవిధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాల్లో చక్కెర, కొవ్వు పదార్థాల పరిమాణాన్ని తగ్గించడం ద్వారా డయాబెటిస్, హృద్రోగం వంటి వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సుమలత, కలైసెల్వి, ఆదిమల్ల శంకర్, రాము, ఉద్యోగులు స్వాతి, మమత, యోగిత, గిరిప్ప, నిర్వాహకులు సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి వేడుకలు


నల్లగొండ : తులసీనగర్ భవాని మాత ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు


చిట్యాల : అన్న ప్రసాద వితరణను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

బతుకమ్మ అంటే ఆడబిడ్డల పండుగ


బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న పశుసంవర్ధక అధికారులు, సిబ్బంది


బతుకమ్మ ఆడుతున్న వ్యవసాయ శాఖ మహిళలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: బతుకమ్మ పండుగ అంటే పూల పండుగ మాత్రమే కాదని.. ఆడబిడ్డల పండుగ అని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆడి పాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఈ పండుగలో వాడే పసుపు, కుంకుమ, బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, కోనేళ్లను శుభ్రపరచడం వెనుక ఆరోగ్య రహస్యం దాగి ఉందన్నారు. నల్లగొండలోని ఎన్జీ కాలేజీ మైదానంలో ఈ నెల 30 వరకు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యాన, హ్యాండ్లూమ్స్ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ..

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, ప్రిన్సిపాల్ డా. శ్రీదేవి, అరుణప్రియ, ప్రేమ్‌సాగర్, కె.అంజిరెడ్డి, వై.ప్రశాంతి, సునీత, నీలిమ, ఉమ పాల్గొన్నారు.


బాల సదన్ బతుకమ్మ తీసుకొస్తున్న సీడీపీఓ, సిబ్బంది


బతుకమ్మ ఆడుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు


బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మలు తీసుకొస్తున్న మహిళలు


పూజలు చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాల మహానాడు బలోపేతానికి కృషి


చెన్నయ్యకు స్వాగతం పలుకుతున్న నాయకులు

నకిరేకల్ : మాలమహానాడు బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గండమల్ల చెన్నయ్య కోరారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గండమల్ల చెన్నయ్య హైదరాబాదు నుంచి సూర్యాపేటలో జరిగే మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతూ బుధవారం కట్టంగూర్‌లో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘం జిల్లా, మండల నాయకులు శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం చెన్నయ్య మాట్లాడుతూ మండలంలో మాలల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. స్వాగతం పలికిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నాగమణి, ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక, జిల్లా కార్యదర్శి బూరుగు శ్రీలత, నియోజకవర్గ అధ్యక్షుడు ముడుసు భిక్షపతి, కట్టంగూర్ మండల అధ్యక్షుడు గండమల్ల అంతయ్య, రేకల భిక్షం, గండమల్ల కిరణ్, ఏకుల సైదులు, నర్సింహ్మ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మర్రిగూడ మండలంలోని పలువురికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు బుధవారం అందజేశారు. దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన సిరికొండ వెంకటయ్యకు రూ.16వేలు, పెంటి నర్సింహకు రూ.30వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నడిమింటి శ్రీను, మునగాల నాగిరెడ్డి, సిరగోని రవి, మునగాల వెంకట్‌రెడ్డి, నడిమింటి రవి, కడారి యాదయ్య, సైదులు, వెంకటయ్య, గిరి, కడారి పెద్దయ్య, రాజు, సత్తయ్య, నరసింహ, మహేష్, యాదయ్య నరేష్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్


పోలీసులకు బ్యాగు అందిస్తున్న డ్రైవర్ శ్రీనివాస్

చండూరు : గట్టుప్పల్ నుంచి చండూరుకు వస్తుండగా పుల్లెంల గ్రామానికి చెందిన కారింగు శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్‌కు తేరటుపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన ఒక బ్యాగు కనిపించింది. దానిని తీసుకువచ్చి నేరుగా చండూరు పోలీస్ స్టేషన్‌లో అందజేసి నిజాయితీ చాటుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ బ్యాగులో రూ.వెయ్యి నగదు, రూ.20 వేల విలువగల ఫోన్, ఇతర డాక్యుమెంట్లు ఉన్నాయి. నిజాయితీగా బ్యాగును పోలీసులకు అప్పగించిన డ్రైవర్ శ్రీనివాస్‌ను ఎస్ఐ వెంకన్న అభినందించారు.

వృత్తి విద్య శిక్షణతో మెరుగైన ఉపాధి

కేతేపల్లి: వృత్తి విద్యా శిక్షణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను పెంచుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమత అన్నారు. కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ మోడల్ స్కూల్‌లో 35 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు దసరా సెలవుల్లో నిర్వహిస్తున్న వృత్తి విద్య శిక్షణను బుధవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. వృత్తి విద్య శిక్షణలో భాగంగా విద్యార్థులకు దుస్తుల రకాలు, డిజైనింగ్, టైలరింగ్‌లో మెళకువలు నేర్పించడంతో పాటు ఆస్పత్రిలో రోగులకు వైద్య సిబ్బంది అందించే వైద్య సేవలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్‌లు హిమబిందు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.